# రివర్స్ గేర్

ఆ వేళ పౌర్ణమి కావడంతో సముద్రుడు కొద్ది సేపట్లో ఉదయించబోయే చంద్రునితో ఆడుకోడానికి సంబరపడుతున్నట్లుగా కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి.

తేజ, పూజ చాలా కాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే హద్దులు మీరకుండా బుద్ధిమంతులుగానే ఉన్నారు. హైదరాబాద్‌లో మంచి జీతంతో ఉద్యోగం చేసే తేజ పెళ్లి ఎందుకు వాయిదా వేస్తున్నాడో పూజకు అర్థంకావడం లేదు.

ఆ రోజు తమ పెళ్లి విషయం తేలిపోవాలని, ఇద్దరి పేరెంట్స్‌కీ తమ విషయం చెప్పేసి లగ్నాలు పెట్టించేసి, ఇద్దరూ కలిసి హైదరాబాద్ వెళ్లాలని పట్టుబట్టింది పూజ. అతను నెలకోసారి రావడం - ఇద్దరూ బీచ్‌లో చల్లని సాయంకాలాలు కబుర్లు చెప్పుకోవడాలూ జరుగుతూనే వుంది.

సాయం సంధ్య పగలంతా వెలుగులు ప్రసరించి, లోకాన్ని కాంతివంతం చేసి, అలసిపోయిన సూర్యుడు తనకు కాంతి తగ్గిపోయినట్లుగా సముద్రపు అంచుల్లో ఎఱ్ఱని బంతిలా మెరిసిపోతూ, పసుపు, ఎరుపు, తెలుపు రంగులలో కలబోసిన వెలుగును విరజిమ్ముతున్నాడు.

వారి ముందు ఒక నేప్‌కిన్ పరిచి వుంది. దానిలో పొటాటో చిప్స్ ప్యాకెట్స్ వున్నాయి. ప్రక్కనే రెండు కూల్‌డ్రింక్ కేన్స్ వున్నాయి.

“పూజా ఇవేళ ఎలాగో ధైర్యంతెచ్చుకుని మా డాడీతో చెప్పాను. షాక్ తిన్నారనుకో... నన్ను చాలా హైబిడ్‌కి మాట్లాడేరట. అయినా క్యాన్సిల్ చేసేశారనుకో. అందుకని మనం సెలబ్రేట్ చేసుకుందాం” అంటూ చిరునవ్వుతో చిప్స్ ప్యాకెట్ ఓపెన్‌చేసి పూజకు ఇచ్చి, కూల్‌డ్రింక్ కేన్స్ తెరిచి, ఒకటి పూజకు ఇవ్వబోయాడు.

అది కాదు తేజా. భలే వండర్‌ఫుల్‌గా వుందే... నిన్ను హైబిడ్‌కి అమ్మేసిన మీ డాడీ మన పెళ్లికి ఎలా ఒప్పుకున్నారంటావ్? అంది పూజ తేజను అదోరకంగా చూస్తూ.

“ఏం అలా అడుగుతున్నావ్? నా మీద నీకు నమ్మకం లేదా?” అన్నాడు తేజ.

ఇంతలో వారిద్దరి ముందూ ఒక బైక్ ఆగింది. దాని మీద ఒక యస్.ఐ., కానిస్టేబుల్ వున్నారు. “మిస్టర్! యూ ఆర్ అండర్ అరెస్ట్” అన్నాడు యస్.ఐ. తేజ చొక్కా కాలర్ పట్టుకుని.

“సర్... మేము ప్రేమించుకుంటున్నాం. త్వరలో పెళ్లి కూడా చేసుకోబోతున్నాం. అలా చూస్తావేం... చెప్పు పూజా” అన్నాడు తేజ.

“కానిస్టేబుల్ ఆ కూల్‌డ్రింక్స్ సీజ్ చెయ్యి. అవి ల్యాబ్‌కి పంపాలి” అన్నాడు యస్.ఐ.

“అదేమిటి? సరదాగా కూల్‌డ్రింక్స్ తెచ్చుకున్నాం. చెప్పవేం పూజా” అన్నాడు తేజ మళ్లీ.

**కె.బి. కృష్ణ**

"థ్యాంక్యూ సర్ –" అంటూ లేచి నిలబడింది పూజ యస్.ఐ. వైపు చూస్తూ.

"అన్యాయం..." అని తేజ అరుస్తూంటే "నీకు స్టేషన్‌లో న్యాయం చేస్తానులే పద..." అంటూ "అమ్మాయ్! మీ డాడీని తీసుకొని పోలీస్ స్టేషన్‌కి రండి" తేజని అతని బైక్ దగ్గరకు లాక్కువెళుతూ చెప్పి వెళ్లిపోయారు ఇద్దరూ.

వెళ్తున్న తేజను చూస్తున్న పూజ, తను ఉదయం తేజ ఇంటికి వెళ్లినప్పుడు జరిగిన సంఘటనను గుర్తుచేసుకుంది.

ఉదయం అతను తన తల్లి తండ్రులతో ఏం మాట్లాడాడో తెలుసుకుందామని పూజ అతని ఇంటికి వెళ్లింది. హాలులో తేజ, అతని తల్లి, తండ్రీ సోఫాలో కూర్చుని మాట్లాడుకుంటున్నారు... గుమ్మం బయట తెరచాటున నిలబడిపోయింది.

"అయితే ఏమిటంటావ్... ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోవాల్సిందేనా! పాతిక లక్షలు కట్నం రా బ్రూట్... ఎంత విలాసవంతమైన జీవితం...?"

"నాన్నా! పూజ చాలా మంచిది, నన్ను ప్రాణంలా ప్రేమించింది".

"డోన్ట్ టెల్ మీ ట్రాష్. డబ్బు లేకపోతే ప్రాణం తృణప్రాయం అవుతుందిరా. రేపు సాయంత్రం బీచ్‌కి వెళ్లండి. డ్రింక్ తాగండి.



ఓకే?”

“అదేంటి డాడీ...”

“వస్తున్నా... కంగారుపడకు. ఆమెకు ఇచ్చే డ్రింక్‌లో ఏదైనా కలుపు. నీ డ్రింక్‌లో ఏమీ వుండదు. మా డాడీ వొప్పుకోలేదు, మనం చని పోదాం అంటూ విచారం నటించు. ఎలాగైనా సరే ఆమెచేత అది తాగించు. ఆమె పడిపోగానే సముద్రంలో తోసేసి వచ్చెయ్. తరువాత నేను చూసుకుంటాను” అంటున్న ఆయన మాటలకు అడ్డువచ్చి “పూర్ పూజ నాన్నా-” అంటున్న తేజని, “షటప్ దూ వాట్ ఐ సే-” అంటూ ఆయన లేచి లోపలికి వెళ్లిపోయారు. తల వంచుకుని తేజ ఇంకో గదిలోకి వెళ్లిపోయాడు.

గుండెలు చేత బట్టుకుని, పరుగుతో వాళ్ల బిల్డింగ్ నుంచి బయటపడింది పూజ.

అయితే ఇక్కడ చిన్న మార్పు చేసాడు తేజ... పాపం! విచారం నటించడం చేతకాలే దేమో...

రోజూ మీడియాలో వస్తున్న ప్రేమకథలు, హత్యలు, ఆత్మహత్యలు, మోసాల కథనాలు చూస్తూ కూడా తను ఈ ఊబిలోకి ఎలా దిగిం దో అర్థంకాక, తన తండ్రికి చెప్తే ఏమవుతుం దో... ఏది ఏమైనా తను ఈ ఊబిలోకి దిగబడ లేదు... “ఇంటి దగ్గర ఎంత రభసచేస్తారో డాడీ” అనుకుంటూ తన ఇంటికి చకచకా వెళ్తోంది పూజ.



విజయవాడలో ‘కథాకేళి’ ఆధ్వర్యంలో నిర్వహించిన గురజాడ 147వ జయంతి సభలో గురజాడ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రముఖ కవి శ్రీ సోమేపల్లి వెంకటసుబ్బమ్మ, ‘కథాకేళి’ సంపాదకురాలు శ్రీమతి నాగకుమారి, ప్రముఖ రచయితలు శ్రీ కాటూరు రవీంద్రత్రివిక్రమ్, శ్రీ వేదగిరి రాంబాబు.